క్లుప్తంగా

గ్రంథాలయంలో పాఠకులకు రూ.5కే భోజనం ఏర్పాటు


రూ.5ల భోజనాన్ని ప్రారంభిస్తున్న గ్రంథాలయ చైర్మన్ రామారావు

భానుపురి (సూర్యాపేట) : గ్రంథాలయంలో ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో అన్నపూర్ణ రూ.5కే మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం స్థానిక గ్రంథాలయంలో రూ.5తో అందించనున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, శ్రావన్‌కుమార్, లైబ్రేరియన్లు శ్యాంసుందర్‌రెడ్డి, కె.విజయభాస్కర్, సృజన, ఫౌండేషన్ నిర్వాహకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న నర్సింగరావు

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 3, 4 అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాలలోని రికార్డులను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహారం అందించాలన్నారు. చిన్నారులు క్రమం తప్పకుండా కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఆయన వెంట సూపర్‌వైజర్లు కందుకూరి మంగమ్మ, ఎండీ.కైరూన్నీసాబేగం తదితరులు ఉన్నారు.

మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రబాబుకు డాక్టరేట్


డాక్టరేట్ అందుకుంటున్నచంద్రబాబు

నాగారం : మండలంలోని పసునూర్ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న బల్గూరి చంద్రబాబు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గురువారం డాక్టరేట్‌ను అందుకున్నారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో ఇన్వెస్టిగేటింగ్ పోలెన్ కాంపోజిషన్ ఇన్ ఎపీస్ హనీ శాంపిల్స్ ఫ్రమ్ నల్లగొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్, ఇండియాఅనే అంశంపై డాక్టర్ ఛాయా పర్యవేక్షణలో పరిశోధనలు చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికిగాను ఉస్మానియా యూనివర్సిటీ వారు పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబును స్నేహితులు గుర్రాల సోమయ్యగౌడ్, డాక్టర్ గుండగాని రాజయ్యగౌడ్, గంగపురి వీరారెడ్డి, కుందమల్ల నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : మండలంలోని గుండెపురి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ మెటీరియల్, డిక్షనరీ బుక్‌లను అందజేశారు. కార్యక్రమంలో దాత రేపూరి రమణారెడ్డి, క్లబ్ అధ్యక్షుడు సోమేష్, కార్యదర్శి గణేష్, కోశాధికారి రమేష్, రామచంద్రంగౌడ్, గిరిగౌడ్, లక్ష్మణ్, శ్రీనివాస్, సుందర్ పాల్గొన్నారు.

రీడింగ్ కుర్చీలు అందజేత


విద్యార్థులకు రీడింగ్ కుర్చీలు అందజేస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తహసీల్దార్ అమీన్‌సింగ్ గురువారం రీడింగ్ కుర్చీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకోని పదోతరగతి పరీక్షలో మంచి మార్కులను సాధించి పాఠశాలకు, గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు, గురువులకు ప్రతిష్ట లు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు

భానుపురి (సూర్యాపేట) : ఆజాద్ హింద్ ఫౌజ్ అధినేత సుభాష్ చంద్రబోస్ జయంతిని సూర్యాపేట పూర్వ విద్యార్థి మిత్రమండలి ఆధ్వర్యంలో స్థానిక పూలే విగ్రహం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లికార్జున్ మాట్లాడారు. ప్రతి భారతీయుడు నేతాజీ వారసులు కావాలని, పాలకులంతా నేతాజీ లాంటి నాయకులు రావాలని కోరుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నల్లపాటి అప్పారావు, కార్యదర్శులు తన్నీరు యాదగిరి, మాధంశెట్టి నాగేశ్వరరావు, వీర్లపాటి వెంకన్న, చంద్రమౌళి, కక్కిరేణి సత్యనారాయణ, తన్నీరు వాసుదేవ్, బత్తుల రమేష్, గాలి సాయి, రాంప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని హెచ్‌ఎం రాందాస్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నాకు రక్తాన్ని ఇవ్వడం మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అన్న నినాదంతో భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుంచి విముక్తి చేయడానికి ప్రయత్నించిన గొప్ప నాయకుడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడిన గొప్పవీరుడన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.వీరేష్, రమేష్, మీనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


భానుపురి (సూర్యాపేట) : చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం వ్యాపారస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, నవీన్‌కుమార్, శ్రీనివాస్, మధు, శశి, జ్యోతిబాసు, మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వ్యాపారస్తులు


నాగారం : సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద ఏడుగురికి రూ.50వేల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని వందశాతం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింగరావు, సూపర్‌వైజర్లు కందుకూరి మంగమ్మ, ఎండీ.కైరూన్నీసా బేగం, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు నరేష్, జెమ్మిలాల్, సుంకరి జనార్దన్, నాతి వీరమల్లు, దానియల్, సుధాకర్, రాపాక సోమేష్ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నిబంధనలు ఎత్తివేయాలని వినతి

పెన్‌పహాడ్ : ఉపాధిహామీ పనులు 20రోజులు పూర్తిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామనే నిబంధనను ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని లింగాల గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో గ్రామ ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి రణపంగ బుచ్చిరాములు, మామిడి భిక్షం, రణపంగ నర్సయ్య, మధు, పుల్లయ్య, వెంకన్న, అనిల్, దేవమ్మ, సైదులు ఉన్నారు.


గ్రామ ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయాలి


కలెక్టరేట్ ఆవరణలో టీపీటీయూ డైరీని విడుదల చేస్తున్న డీఈఓ అశోక్

భానుపురి (సూర్యాపేట) : మార్చిలో జరిగే పదోతరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రొగ్రెస్ టీచర్స్ యూనియన్ (టీపీటీయూ)ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పదోతరగతి ఫలితాలలో తెలంగాణలోనే సూర్యాపేట జిల్లా మొదటి స్థానం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కడపర్తి శ్రీనివాస్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి నాగయ్య, జిల్లా సహాధ్యక్షులు బచ్చుపల్లి శంకర్‌రావు, ముంతా శ్రీనివాస్, గునగంటి కృష్ణయ్య, వివిధ మండలాల అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, వి.శ్రీనివాస్ రెడ్డి, బత్తుల ఉపేందర్, కాసర్ల వెంకన్న, ఎం.ఉదయ్ కుమార్, ఏ.హరికృష్ణ, ఎస్.పాపయ్య, నాయకులు రమేష్, సోమయ్య, నాగరాజు, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

భానుపురి (సూర్యాపేట) : సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఎం రాష్ట్ర 4వ మహాసభల్లో భాగంగా ఈ నెల 25న నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం పట్టణంలో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటికి సీపీఎం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, కొప్పుల రజిత, మద్దెల జ్యోతి, వీరబోయిన రవి, వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు కప్పల సత్యం, టేకుల సుధాకర్, మాధగోని మల్లయ్య, గంగపురి శశిరేఖ, రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25నుంచి 28వరకు జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పూలోజు సైదులు, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, దీకొండ ఉపేందర్, పాతూరి మల్లారెడ్డి, పాల్వాయి కవిత, చిదిరాల నారాయణ, కన్నె వీరన్న, గంధసిరి ఎల్లయ్య, దూదిగామ మల్సూర్, నర్సయ్య, రాంబాబు పాల్గొన్నారు.

నూతనకల్ : సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25నుంచి 28వరకు నిర్వహించే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాసభలను పురస్కరించుకొని విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


సూర్యాపేటలో విరాళాలు సేకరిస్తూ ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

సభను జయప్రదం చేయాలి

తుంగతుర్తి : సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25నుంచి 28వరకు జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా నేడే మండలంలోని కొత్తగూడెం గ్రామం నుంచి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జ్యోతిని తీసుకెళ్లే కార్యక్రమ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, తాటి విజయమ్మ, మేడే ప్రభాకర్, పేర్ల పాపయ్య, లచ్చయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్‌పై మారణహోమం ఆపాలి

భానుపురి (సూర్యాపేట) : నక్సల్స్ రహిత భారత దేశాన్ని నిర్మిస్తానని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటనలు చేస్తూ ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మారణహోమం సృష్టిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కారింగుల వెంకన్న, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పేర్ల నాగయ్య, నాయకులు వేర్పుల లక్ష్మయ్య, వాసా పల్లయ్య, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

శాంతిచర్చలు జరపాలి

సూర్యాపేటటౌన్ : ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ కగార్ ఎన్‌కౌంటర్ మారణకాండను ఖండిస్తున్నామని, వందలాది మంది ఆదివాసులను కాల్చి చంపడం వెంటనే ఆపాలని కోరుతూ గురువారం రాత్రి సూర్యాపేట కొత్త బస్టాండ్ సెంటర్లో ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. యుద్ధం ఆపి శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య, ప్రజా సంఘాల నాయకులు నారబోయిన వెంకట్‌యాదవ్, నల్లెడ మాధవ రెడ్డి, పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అవుల నాగరాజు, అబ్దుల్‌కరీం, డేవిడ్‌కుమార్, కొత్తపల్లి శివకుమార్, భానుప్రసాద్, సత్యనారాయణ, ధర్మార్జున్ తదితరులు పాల్గొన్నారు.



భానుపురి (సూర్యాపేట) : సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి శివకుమార్

అసత్య ప్రచారాలు మానుకోవాలి

నూతనకల్ : ప్రభుత్వ పథకాలపై బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలపై ప్రతిపక్ష నేతలు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వకపోగా పుట్టిన బిడ్డకు పది సంవత్సరాలు వచ్చినా రేషన్ కార్డులో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పలేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ బాణాల సుదర్శన్‌రెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, అనంతుల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు, పులుసు రవి, మల్లారెడ్డి, కూసు వెంకన్న, సురేష్, వెంకటనర్సు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్ధారణ శిబిరం

అర్వపల్లి : మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో గురువారం క్షయవ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ మాట్లాడారు. ఎవరికైనా టీబీ లక్షణాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పీహెచ్‌సీలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, ఎంఎల్‌హెచ్‌పీ, వస్రిత, హెల్త్ అసిస్టెంట్‌లు శ్రీనివాస్, ఊర్మిళ, ఆశా కార్యకర్తలు శోభ, విజయ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

● కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 28 వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో కలెక్టర్ మాట్లాడారు. ఈనెల 26 నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈనేపథ్యంలో లబ్ధిదారులను గుర్తించేందుకు సభలు నిర్వహిస్తున్నామన్నారు. సభలో చదివిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 28 వ వార్డులో గతంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 461 మంది దరఖాస్తు చేసుకోగా 46 మందికి ఇళ్ల స్థలాలు ఉండగా, 415 మందికి ఇళ్ల స్థలాలు లేవని, అలాగే రేషన్ కార్డుల గురించి 295 దరఖాస్తులు రాగా అందులో ప్రజా పాలనలో 195, మీసేవ ద్వారా 50, కలెక్టరేట్ ద్వారా 50 మొత్తం 295 దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు తెలిపారు. గురువారం మండలంలోని వేల్పుచర్లలో డీపీఓ నారాయణరెడ్డి, డీఏఓ శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఆయన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. అలాగే కోడూరు, కొమ్మాల, కాసర్లపహాడ్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ గోపి, ఏఓ గణేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మొరపాక సత్యం, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, నెహ్రూ నాయక్, ఫర్హాన, నారాయణమూర్తి పాల్గొన్నారు.

సూర్యాపేట : ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు. గురువారం పట్టణంలోని 32వవార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుణగంటి వంశీ, మండారి డేవిడ్‌కుమార్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ ఉమారాణి, ఆదినారాయణ, సతీష్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

నాగారం : అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీఓ కె.మారయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగారం బంగ్లా, లక్ష్మాపురం, పసునూర్, ఈటూరు గ్రామాలల్లోని గ్రామసభలలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామసభల్లో అర్హుల జాబితా వెల్లడించి, నూతనంగా ఆయా పథకాల కోసం దరఖాస్తులను, అభ్యంతరాలను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఏఓ కృష్ణకాంత్, డీటీ షాహిన్‌బేగం, ఎంపీఎస్‌ఓ చింతమల్ల రమేష్, ఏపీఓ రవి, ఏపీఎం శోభారాణి, కార్యదర్శులు, ఏఈఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సూర్యాపేట : 28వ వార్డులో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సంక్షేమ పథకాల్లో అర్హులకు అన్యాయం

ప్రభుత్వం సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించి నిర్వహిస్తున్న గ్రామసభలలో అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు కుంభం కరుణాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీజేపీ నాయకులు భాషబోయిన యాదగిరి, అంజయ్య, లింగయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలపై మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభలు గురువారం కొనసాగాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీఓ హసీమ్, ఎంఈఓ ధారాసింగ్, వ్యవసాయ అధికారిణి దివ్య, సూపరింటెండెంట్ వెంకటాచారి, ఎంపీఓ రాజేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా పాలన గ్రామ సభలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కన్నెబోయిన రేణుకలక్ష్మయ్య, డిప్యూటీ తహసీల్దార్ జాన్‌మహ్మద్, మున్సిపల్ మేనేజర్ రాజు, సోమల్లు, మల్లయ్య, అయిలయ్య, సోమనర్సయ్య, రాములు, ప్రవీణ్, భూక్యా కుమార్, పరమేష్‌నాయక్ పాల్గొన్నారు.

మద్దిరాల : అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డుల కోరకు ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీఓ ఇబ్రహీం, నాయకులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కస్తూరి శ్రీనివాస్‌రెడ్డి, పచ్చిపాల వెంకన్న, తీకుల సుధాకర్‌రెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, కొమ్ము వెంకన్న, పాల్గొన్నారు.


అర్వపల్లి : గ్రామసభలో మాట్లాడుతున్న సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు


పెన్‌పహాడ్ : ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ లాలు

పెన్‌పహాడ్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తహసీల్దార్ లాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ సంజీవయ్య, ఏఓ అనిల్, ఎంఈఓ నకిరేకంటి రవి, పశువైద్యాధికారి కిరణ్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, ఆర్‌ఐలు రంజిత్‌రెడ్డి, అజీజా, కార్యదర్శులు ఉన్నారు.

నూతనకల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని తాళ్లసింగారం, సోమ్లాతండా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీఓ శేషుకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కాశీతండా, బండరామారం, గానుగుబండ, కర్విరాల, కేశవాపురం, మానాపురం, రామన్నగూడెంతండా, ఏనెకుంటతండా, తూర్పుగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఎంఈఓ బోయిని లింగయ్య, ఇన్‌చార్జ్ ఏడీ బాలకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ కంఠమయ్య, ఎంపీఓ సందీప్, ఆర్‌ఐలు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పచ్చదనం, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం

తిరుమలగిరి : మున్సిపాలిటీలో పచ్చదనం, పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రూ.కోటి మున్సిపల్ నిధులతో పారిశుద్ధ్య పనులకు జేసీబీ, డోజర్, ట్రాక్టర్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఈ సంవత్సర కాలంలో సహకరించిన కౌన్సిలర్లకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటమణికిరణ్, ఈఈ గిల కత్తుల సత్యనారాయణ, వైస్ చైర్మన్ కేశిడి సరళ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ

ఆన్‌లైన్ వ్యాపారాలతో మోసపోవద్దు

పెన్‌పహాడ్ : ఆన్‌లైన్ వ్యాపారాల్లో చేరి ప్రజలు మోసపోవద్దని ఎస్‌ఐ గోపికృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌లో గొలుసు కట్టు వ్యాపారాల ద్వారా లాభాలు పొందవచ్చని చేసే ప్రచారాలను నమ్మవద్దని, దీంతో ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వెబ్ లింకులు, ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్‌లోడ్ చేయవద్దని మోస పూరిత ప్రకటనలపై ఆర్థిక మోసాలపై సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930, వాట్సాప్ నంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్‌ఐ తెలిపారు.

చైన్ సిస్టమ్ పథకాలు నమ్మొద్దు

తుంగతుర్తి : ప్రజలు చైన్ సిస్టమ్ పథకాలు, మల్టీలెవెల్ మార్కెటింగ్ కంపెనీలలో చేరి ఆర్థికంగా మోసపోవద్దని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీనునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో చైన్‌సిస్టమ్ పథకాల మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఒక్కరుగా చేరి మరలా ఒక్కొక్కరు ఇద్దరినీ చేర్పించే చైన్ సిస్టమ్ పథకాలు చట్ట విరుద్ధమన్నారు. చైన్‌సిస్టం స్కీంలను ప్రోత్సహించిన వారు, వాటిని నడిపిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలకు బాధ్యత వహిస్తారని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్‌ఐ రుద్ర క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఫ్లైఓవర్ నిర్మించొద్దని వినతి

అర్వపల్లి : అర్వపల్లిలో ఫ్లైఓవర్ నిర్మించే యోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ గురువారం స్థానికులు హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే 4ఏళ్ల కిందట రెండు జాతీయ రహదారుల నిర్మాణం సందర్భంగా 200 పైగానే ఇళ్లు, దుకాణాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయామని, మళ్లీ ఫ్లైఓవర్ నిర్మాణం అంటూ సర్వే చేస్తున్నారని అన్నారు. అర్వపల్లిలో నిర్మించిన వైజంక్షన్‌లో 5ఏళ్లలో ఒక్క ప్రమాదం కూడా జరగలేదని అలాంటి పరిస్థితిలో ఫ్లైఓవర్ నిర్మాణం ఎవరి కోసమని ప్రశ్నించారు. నిర్మాణ యోచనను విరమించుకొని స్థానికులు ఈఎన్‌సీకి వినతిపత్రంలో కోరారు.

గర్భిణులకు ఆరోగ్యంపై అవగాహన

నాగారం : గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గర్భిణులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వారికి క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు, ఉచిత మందులు అందజేయనున్నట్లు తెలిపారు. సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, సూపర్‌వైజర్ రామచంద్ర, సరస్వతి, ప్రవీణ్‌రెడ్డి, నాగరాజు, గర్భిణులు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

సూర్యాపేటటౌన్ : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం పట్టణంలోని ఎంఏఎం పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై తెలియజేయాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.